కథ

# రాజమార్గముండగా

పి.వి.డి.ఎస్. ప్రకాష్

''హాయ్ స్వీటీ!

ఆ విషయం ఏం చేసావ్? ఎంత త్వరగా డిసెషన్ తీసుకుంటే అంత మంచిది. లవర్స్‌గా హిస్టరీ క్రియేట్ చేసినవాళ్లమవుతాం. ఇంకా ఆలస్యం చేసామా.. ఏమవుతుంది?

మరో వారంలో నీ పెళ్లవుతుంది. ఓ ఇల్లవుతుంది. మెళ్లో తాళితో.. పెళ్లామనే కొత్త స్టేటస్‌తో... వయసుకి మించిన ఆరిందాతనంతో... నువ్వు మెరిసిపోతావ్. నేనూ అంతే! నువ్వు పంజాబీ డ్రస్సులోంచి చీరలోకి మారి లైఫ్‌లో వచ్చే ఏకైక ఉత్సవాన్ని అత్యంత రమణీయంగా, కమనీయంగా జరుపుకుంటుంటే... నేనూరుకుంటానా? మగాడ్ని. ఆపై మొనగాడ్ని. జీన్స్ నుంచీ నేనూ పంచెలోకి మారుతా. పెద్దరికమనే ఉత్తరీయం మెళ్లో వేసుకుని.. మొగుడనే మెడల్ కోసం పంతులు గారి ముందు మెడలు వంచేస్తా.

ఆ తర్వాత షరా మామూలే! సాదీసీదా మొగుడ్స్ పెళ్లామ్స్ కహానీయే. రొటీన్ థీరీ... యమ రొటీన్ స్టోరీ... థ్రిల్ లేని లైఫూ లైఫేనా.. లవర్ కాని వైఫూ వైఫేనా...? వెనక్కి తిరిగి చూసుకుంటే.. ఒళ్లు గగుర్పొడిచేందుకు హాట్‌హాట్ హగ్స్, స్వీట్‌స్వీట్ కిస్సెస్ కొన్నయినా ఉండొద్దా?

అపుడేగా.. జీవనోత్సవం పండేది. ఉత్తేజం పండుగ చేసుకునేది. చరమాంకంలో వెండిపోగుల్లాంటి మీసాలు మెలేస్తూ... ఒళ్లో కూర్చున్న మనవడికి దర్జాగా చెప్పుకునేందుకు ఓ కథైనా ఉండాలిగా... ఆ కథకిపుడే శ్రీకారం చుడదాం. లేటువయసులో ఘాటు ప్రేమను తలచితలచీ థ్రిల్లయ్యేందుకు ఇపుడో ఈవెంట్‌ని ఆహ్వానిద్దాం. లైఫంతా గుండెభరిణలో దాచుకుని మరీ గుర్తుంచుకునేందుకుగాను.. ఓ మధుర జ్ఞాపకానికి జంటగా రెడ్ కార్పెట్ పరుద్దాం. పెళ్లికి ముందు వెన్వెంటనే మనమో సాహసం చేయాలి.

ఆ సాహసానికిదే నా ఆహ్వానం. షెడ్యూల్ ప్రకారం ఈవెనింగ్ గోల్కొండ హోటల్ రూం నంబర్ ఫోర్ నాట్ టూలో నీకోసం వెయిట్ చేస్తుంటా... ఆ తర్వాత జరగబోయే కహానీ ఏంటో నీకూ తెలుసుగా....

నీ-భరద్వాజ.

లెటరంతా చదివింది కార్తీక. ఒకసారి కాదు.. పదే పదే. అతడు దేనికోసం తహతహలాడ్తున్నాడో.. దేని కోసం తపన పడ్తున్నాడో ఆమెకు అర్థమవుతూనే ఉంది. అయితే... పెళ్లికి ముందే... ఇలాటివి ఇంటా వంటా లేనేలేవు. ఆ సంగతి ఎలా చెప్పాలో ఆమెకు తెలీడం లేదు.

మరోసారి ఉత్తరంలోకి తొంగిచూసింది కార్తీక. ఆ ఉత్తరంలోని ప్రతి అక్షరమూ భరద్వాజ మనసుని ఏ సంకోచాలు లేకుండా సంపూర్ణంగా ఆవిష్కరిస్తూనే ఉంది. అతడేం కోరుకుంటున్నాడో అర్థంకానంత అమాయకురాలు కాదు కార్తీక. వంటికి వయసొచ్చిందనేగా పెద్దలు ఈ పెళ్లి పేరంటం చేస్తున్నారు.

ఇంకెన్ని రోజులు... ఓన్లీ సెవన్ డేస్.

మళ్లీ ఈ వారం తిరిగొచ్చేసరికి మెళ్లో తాళి పడ్తుంది.

మిస్‌ని మిస్ చేస్తూ.. మిసెస్‌గా మారిపోతుంది.

అపుడు సంకేతస్థలాలు ఏకాంతాల కోసం వెంపర్లాడక్కర్లేదు. మాటిమాటికీ సెల్‌లో షార్ట్ మెసేజ్‌లు పంపక్కర్లేదు. ఒకే ఒక్క కౌగిలంటూ వెనుకెనుక తిరుగుతూ బతిమాలక్కర్లేదు. గోరుముద్ద కోసం, సంగోరు ముద్దు కోసం బిచ్చగాడిలా అడుక్కోనక్కర్లేదు.

సొంతదారుడిలా యమదర్జాగా అందుకోవచ్చు. ఎదుట ఎంచక్కని రాచమార్గముండగా.. దొడ్డిదారినాశ్రయిస్తానంటాడేంటీ... ఇంకా మొగుడు కాని ఈ మొగుడు.

ఆలోచిస్తోంది కార్తీక. ఆమెకు సీన్ అర్థమైంది. స్క్రీన్‌ప్లేయే అర్థం కావడం లేదు. కాగల కార్యం జరక్కుండా ఔననలేదు. అలాగనీ.... కాబోయే మొగుడ్ని కాదనలేదు. దాంతో... ఏం సమాధానమివ్వాలో ఆమెకస్సలు అర్థం కావడం లేదు.

సెల్ రింగైంది. భరద్వాజే. ఫోన్ లిఫ్ట్ చేసేందుకు తటాపటాయిస్తోంది కార్తీక. లిఫ్ట్ చేయగానే అతనడిగే క్వశ్చనేంటో తెలుసు.

''లెటరందిందా?'' అందుకుని, అందులోది చదువుకుని అబద్ధం చెప్పలేదుగా. అదే చెప్తుంది తను. ఆ తర్వాత మరో ప్రశ్న సంధిస్తాడు.

''ఫోన్ రింగవుతుంటే... ఏ లోకంలో ఉన్నావే... ఎత్తవేం?'' కాఫీకప్పుతో గదిలోకొచ్చిన అమ్మ అంది.

''కాస్త బద్ధకంగా ఉంటే...'' లేని నవ్వుని పెదాలపై పులుముకుని సమాధానమిచ్చింది కార్తీక.

''బాగుంది సంబడం. పుట్టి బుద్దెరిగి నీలాటి దాన్ని చూళ్లేదు. ఫోన్ లిఫ్ట్ చేయడానికి అంత బద్ధకమైతే ... రేపు పెళ్లి చేసుకుని ఇల్లెలా నడపగలవు...'' అంటూ కార్తీక చేతిలోని సెల్‌ని అందుకుని.. 'హలో...' అందామె.

వెంటనే, గొంతు గుర్తు పట్టి... ''కాబోయే అల్లుడు గారే... మాట్లాడు. మాట్లాడకపోతే కోపగించుకుంటారు...'' అంటూ సెల్ చేతికిచ్చింది.

''మాట్లాడినా పోట్లాడుతాడు... అల్లుడిగారి గిల్లుడు గురించి నీకేం తెల్సు...'' అనుకుంది కార్తీక.

''ఇదిగో, టీపాయ్ మీద కాఫీకప్పుంచాను. వేడి తగ్గకుండా వేగంగా తాగు...'' నవ్వుకుంటూ వెళ్లిపోయిందక్కడ్నుంచీ.

ఫోన్‌లోనూ భరద్వాజ అదే అంటున్నాడు... ''ముహూర్తాలా... ములక్కాయా.. వేడి కూడా రుచే.. ఇంతకీ, ఏం చేసావ్? ఈవెనింగ్ కలుస్తున్నావా? నువ్వొస్తానంటే ఏకాంత సంకేతస్థలంలో ఇప్పట్నుంచే వెయిట్ చేస్తా...''

''చెయ్యండి... వెయిటరనుకుని ఏ కస్టమరో కాఫీ ఆర్డర్ చేస్తాడు...'' ముత్యాలు నేలరాలినట్లు గలగలా నవ్వింది కార్తీక.

''గలగలమనీ నవ్వకే సొగసు కందిపోతుంది. చిలి

పికళ్లు మూయకే చీకటిపడిపోతుంది...'' రాగయుక్తంగా పాడాడు భరద్వాజ.

''అయ్యగారికి కవిత్వమొస్తుందే..''

''చేతబడి చేసింది నువ్వేగా...''

''నేనా...''

''అబ్బో... చూపుల్తో చంపేయడం.... చిర్నవ్వుల్తో బతికించడం మీ లేడీస్‌కి తెలిసినంతగా మాకు తెలియవులే..''

''లేడీసంటున్నారు. ఎంతమంది తెలుసేంటీ?''

''హమ్మో.. గ్రమిటికల్ మిస్టెక్. నిన్ను చూసాక ఏ పనీ సవ్యంగా చేయడం లేదు. ఉదయం లేస్తూనే షేవింగ్ క్రీమ్‌తో బ్రష్ చేయడం... మంచినీళ్లలా పొగలు కక్కే కాఫీ గభాల్న తాగేయడం... మాటిమాటికీ పలవరించడం... పెళ్లి చూపులు కాదుకానీ... పిచ్చి చూపులొచ్చేసాయ్...''

''అయితే.... ఎలా?''

''అందుకేగా...నిన్నే మందు అడుగుతోంది...''

''ఇంకా తాలే కట్టలేదు.. అపుడేనా...''

''అప్పటిదాకా బతికుండాలిగా...''

కార్తీక మాట్లాడలేదు.

''ఇంతకీ ఈవెనింగ్ వస్తున్నట్టా... నే పస్తున్నట్టా...''

''వస్తున్నా...''

ఆ సాయంత్రం గోల్కొండ హోటల్ రిసెప్షన్‌లో భరద్వాజ అసహనంగా తిరుగుతున్నాడు. మాటిమాటికి గడియారం కేసి, ప్రవేశద్వారం కేసి చూస్తున్నాడు. ఏ ఆటో ఆగినా... కార్తీక వచ్చిందేమోననే ఆశ. ఏ అడుగుల సడి విన్నా... ఆమె వచ్చేసిందనే ఆత్రుత. సోఫాలో కుదురుగా కూర్చోలేక అపసోపాలు పడ్తున్నాడు. నిటారుగా నిల్చోలేక నానా అవస్థలు పడ్తున్నాడు.

కార్తీక చుట్టే గింగిరాలు తిరగుతున్న మనసుని అదుపు చేయడం చేతకాక.. అటూఇటూ పచార్లు చేస్తున్నాడు. ఉండబట్టలేక మళ్లీ ఫోన్ చేసాడు.

''హల్లో... ఎక్కడ...''

''దగ్గర్లోనే...'' కార్తీక సమాధానం.

''అంటే... ఎంత దూరంలో..''

''దూరంలో కాదు.. దగ్గర్లోనే.. హైద్రాబాద్ ట్రాఫిక్ తెలుసుగా.. అర్థం చేసుకోవూ..''

''సర్లే... త్వరగా రా..''

''వచ్చేసా...'' సెల్ అవసరం లేకుండానే కార్తీక వాయిస్ వినిపించింది. పక్కకు తిరిగి చూసాడు భరద్వాజ. ఎదురుగా కార్తీక.

తెల్ల చీరలో వంపుసొంపులు చుట్టేసుకుని, శిగలో మల్లెలు తురుముకుని దేవకన్యలా నిల్చుంది.

''చేతిలో పాలగ్లాసు లేకుండా శోభనానికొచ్చావే... ఏం చేయాలనీ...'' కొంటెగా నవ్వుతూ అన్నాడు భరద్వాజ.

ఆ మాటలకు ఒక్కసారిగా ఆమె బుగ్గలు అరుణిమ దాల్చాయి.

''సర్లే రా.. ఏదో ఒకటి చేద్దాం...''

ముందుగా అతను నడుస్తుంటే.. అతని అడుగులో అడుగులేసుకుంటూ ఆమె నడుస్తోంది. సడన్‌గా అతనాగాడు.

ప్రశ్నార్థకంగా చూసిందతనివేపు కార్తీక.

''పెళ్లంటే ఏడడుగులేగా..''

''అయితే..''

''ఇపుడు నడిచేసాం..''

''అంటే...''

''మన పెళ్లయిపోయినట్లే..''


''ఔనా...''

''ఔను....'' రూం తలుపులు తెరుస్తూ అన్నాడు భరద్వాజ.

భరద్వాజని నెల్లాళ్ల క్రితమే చూసింది కార్తీక. అదీ పెళ్లి చూపుల్లోనే.

ఆ తర్వాత ఎపుడూ ఎరుగని అందమైన సాయంకాలాలు ఆమె ముందు వరుసగా క్యూ కడుతూ ఎర్రెర్రని కుంకుమలారబోస్తున్నాయ్.

గుండెభరిణెలో కోకొల్లలుగా అనుభూతులను భద్రపరుస్తున్నాయ్. సిటీలో అంతకుముందు తిరిగిన ప్రదేశాలే. అయినా, భరద్వాజ పక్కనుండగా... అంతకుముందు లేని ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయ్. చాలాసార్లు తిరిగిన టాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్ అతనితో నడుస్తుండగా



కొత్తందాల్లో కన్పించాయ్. రాత్రవుతుంటే.. నగరసుందరి ధరించిన విద్యుత్ కాంతుల ధగధగల్లో హుస్సేన్ సాగర్ జలాల్లో సరికొత్త మెరుపులు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసాయ్. జనం లేని సిన్మా థియేటర్లో పేరే తెలీని పాత సిన్మా చూడ్డం కూడా మరిచిపోలేని అనుభూతే.

పెళ్ళిచూపులకీ.. నిశ్చితార్థానికి వారం రోజుల తేడా. నిశ్చితార్థానికీ పెళ్లికి మూడువారాల తేడా.

ఆ మూడు వారాల్లో బతుకుంతా సరిపడే ముచ్చట తీర్చుకుందామని భరద్వాజ సరదా. నిన్న మొన్నటిదాకా భరద్వాజ కూడా తనలాగే చదువుల సందట్లో కొట్టుమిట్టాడాడు. ఉద్యోగం వచ్చేదాకా ఉంటర్వ్యూలంటూ ఆఫీసుల చుట్టూ తెగ తిరిగాడు. జాబ్ వచ్చిన తర్వాత... బాచిలర్గా అస్సలుండలేక... పెళ్లి చూపులకు సిద్ధపడ్డాడు.


ఒకేఒక ఐడియా జీవితాన్ని మార్చేసినట్లు.. ఇద్దరికీ ఒకే ఒక పెళ్లి చూపులు జరిగాయ్.

ఒకర్నొకరు ఇద్దరూ నచ్చుకున్నారు.

ఆ తర్వాతనుంచే ఈ కథ మొదలైంది.

"ఎలాగో పెళ్లి చేసుకోబోతున్నాం. ఈలోపుగా లవర్స్గా ఎంజాయ్ చేద్దాం. ఎనీ అబ్జెక్షన్?" పెళ్ళిచూపులతర్వాత ఓరోజు ఎస్సెమ్మెస్ పంపించాడు భరద్వాజ. అప్పట్నుంచీ సాయంకాలాలు జోడీగా తిరగడం మొదలెట్టారు. రోజురోజుకీ చనువెక్కువవడం తోపాటు... ఇతను/ఈమె నా సొంతమనే సాధికారికత.. ఇద్దర్లోనూ పెరుగుతూ వస్తోంది.

"రూమెలా ఉంది..." అడిగాడు భరద్వాజ.



కవిత

## దివాస్వప్నం

వాళ్లు ప్రపంచంలో మరణిస్తూ
కలల్లో జీవిస్తుంటారు.
ఆ జీవచ్ఛవాల అంతరంగాల నిండా
ఆశల పువ్వులే
ఆ పువ్వుల్లోని మకరందాన్ని
కొద్ది కొద్దిగా ఆస్వాదిస్తూ
కష్టాల కడలిలో జీవన నావని
చేతులే తెడ్లుగా తోసుకెళ్తుంటారు

తూర్పున దివాకరుడ్ని చూడగానే
మార్పుకోసం మరోదివా స్వప్నం చూస్తారు
ఆ స్వప్నంలో వాళ్లు
చీకటికి నిప్పంటిస్తారు
ఆ నిప్పుల్లో ఆకలిని కాలుస్తుంటారు
దరిద్రాన్ని దావగొడుతుంటారు
కల చెదిరి పోగానే
అడుగులు బరువుగా వేస్తూ
అస్తమయం దాకా నడుస్తూనే ఉంటారు.

**-కాటూరు రవీంద్రత్రివిక్రమ్**
**9849568901**

"మన హృదయాల్లాగే..."

"అంటే.."

"మనమొచ్చేదాకా ఈ గది శూన్యమేగా... ఇపుడు మనమొచ్చాం. గదంతా సందడే సందడి..."

ఆ తర్వాత మాటలు లేవు. కేవలం చూపులే. వెంట తెచ్చిన చిప్స్, కూల్ డ్రింక్స్ తినడం, తాగడం పూర్తిచేసాక..

"ఇపుడు చెప్పు... ఏం చేద్దాం..."

"ఏం చేయాలో నాకు మాత్రం ఏం తెల్సు... ? ఏదో రమ్మన్నావనీ వచ్చానంతే..."

"నాకు మాత్రం థీరీ తెలుసు. ప్రాక్టికల్సే... ఎక్కడ్నుంచీ మొదలెట్టాలో కాస్త తికమక..."

"ప్రాక్టికల్స్ ఎక్కడపడ్తే అక్కడ చేయరు"

"మరెక్కడ చేస్తారు?"

"లేబరేటరీల్లో..."

"అది మనకేది...?"

"పంతులుగారు నిర్ణయించిన ముహూర్తానికే... ఆ ప్రాక్టికల్స్. శోభనం గదే మన లేబరేటరీ... ఇలా హోటల్ రూంలో కాదు..."

"పోనీ.. కాన్సెప్ట్ మార్చేద్దాం..."

"ఎలా?"

ఒక్కసారి భరద్వాజ కార్తీక మీదకు దూకాడు. ఆమెని రెండు చేతుల్లో తీసుకుని అపురూపంగా పొదివి పట్టుకుని... "దీన్ని రిహార్సల్స్ అనుకుందాం...." అన్నాడు. ఊహించని ఈ పరిణామానికి కార్తీక ఉక్కిరిబిక్కిరే అయింది. చెక్కిలికి అతడి వేడి ఊపిరి తగలడంతో శరీరమంతా ప్రకంపనలకు గురైన వేణువే అయింది. ముంగురుల్ని సవరిస్తూ, అభిరుచిగల చిత్రకారుడిలా కనుబొమ్మల్ని మురిపెంగా దిద్దుతూ... బుగ్గపై పులుముకున్న ఎర్రెర్రని గులాబీ మొగ్గల్ని సంబరంగా తురుముతూ సందడి చేస్తున్నాడు భరద్వాజ.

"ప్లీజ్... ఇపుడు కాదు.." వారించబోతోంది కార్తీక.

"మరెపుడు..?" మత్తుగా అడుగుతూనే భరద్వాజ ఆమెని సొంతం చేసుకుంటున్నాడు.

"ఏమీ తెలీదన్నారుగా.."

"సిన్మాలు చూసిన ఎక్స్పీరియన్స్ ఎక్కడికి పోతుంది...?"

"ఒకరికొకరు దగ్గరవగానే లైట్లార్పేస్తారుగా..."

"ఆ తర్వాతేం జరుగుతుందనేగా.. నీ ప్రశ్న... " అంటూనే భరద్వాజ ఆమె మెడవొంపులో ముఖం దాచుకున్నాడు. శిరోజాల్లోని మల్లెల పరిమళం అతని నాసికాపుటాలకు తాకి మత్తెక్కిస్తోంది.

"కటౌట్లలో సినీ హీరోయిన్లను ఎంతమందిని చూసినా ఈ మత్తు కలగలేదే పిల్లా..." గుసగుసగా అన్నాడు భరద్వాజ. అతనామె పెదాలపై ప్రేమ లేఖ రాసాడు. చెక్కిలిపై చిరుగాటు పెట్టాడు. కళ్లలో కళ్లు పెట్టి చూస్తూ... కబుర్లెన్నో చెప్పాడు. ఓ చేత్తో శిరోజాలను సవరిస్తూనే.. మరో చేత్తో పయ్యెద తెర తొలగించాడు. శ్రీనాథుడి సీసపద్యాల్లాంటి రెండు పాలపుంతలు కన్పించగానే అతని కళ్లు ఆశ్చర్యంతో మరింత విశాలమయ్యాయి.

"నిన్నా దేముడు... రంభా మేనక చెమటతో చేసాడేంటి" ఏ సంకోచం లేకుండా అడిగేసాడు భరద్వాజ. సిగ్గుతో ముడుచుకుపోయింది కార్తీక. ఆ తర్వాత అతని చేతులు మరింత కిందికి దిగి.. నాభిప్రాంతాన్ని తడిమాయ్. అతని చూపులు లోతుగా ఉన్న బొడ్డులోకి సుతిమెత్తగా జారిపోయాయి. "పైన హిమశైల శిఖరాలు. కింద అంతులేని పాతాళాలు. మధ్యలో ఈ మధ్యప్రదేశ్ మతే పోగొడ్తోంది...." అంటూ లోయల్లోకి జారిపోతున్నాడతను.

అంతలో తెలివి తెచ్చుకున్న కార్తీక ఒక్కసారిగా అతన్ని విదిలించింది.

తర్వాత విడిపోయిన చీర సరి చేసుకుంటూ.. "ఇక, వెళ్దాం..." అంది.

ఎంతో ఇష్టపడి చూద్దామనుకున్న సిన్మాని ఇంటర్వెల్లోనే ఆగిపోయినంత బాధ కలిగింది భరద్వాజకి.

"ప్లీజ్.. కార్తీకా..." బిగియారా కౌగిలించుకుంటూ బతిమలాడసాగాడు భరద్వాజ.

"నో.. అన్నీ పెళ్లి తర్వాతే. అంతదాకా ఓపిక పట్టలేవా? అర్థం చేసుకో.."

"ఓ పక్క చకచకా పెళ్లిపనులు జరిగిపోతున్నాయ్. మరోపక్క ఇన్విటేషన్లు రడీ అయిపోతున్నాయ్. ఇంకా డౌటెందుకు?"

"అన్నీ వరుసగా జరిగితేనే అందం చందం. లేచిన వెంటనే బ్రష్ చేసుకోవాలి. ఆ తర్వాతేగా ఏం తిన్నా.. ఏం తాగినా"

"అంటే నీ దృష్టిలో బెడ్ కాఫీ తాగేవాళ్లే లేరా?"

"బెడ్ కాఫీ వరకూ ఒకే. బెడ్ మీల్స్ అంటే చిరాగ్గా లేదూ... ముఖం కడుక్కోకుండా ఆకలేస్తుందని అన్నం తినేస్తారా.. ఎవరైనా?"

భరద్వాజ ఆన్సరివ్వలేదు.

"ఇంకో విషం చెప్తా నీకు. నువ్వు బెడ్ కాఫీ లాగించేసావ్.."

అర్థం కానట్టు చూసాడు.

"నీ టూర్ ప్రోగ్రామ్ మధ్యప్రదేశ్ వరకూ వచ్చిందిగా. శిఖరాల అందాలు చూసావ్. ఇంకేం చూడాలి... లోయలు తప్పా?"

"ఔనౌను... అందాల అరకులోయ చూడాల్సిందే..."

"అవీ చూద్దువుగానీ..."

"ఎపుడో...?"

"ఫస్ట్ నైట్కే... గుడ్ నైట్..."

ఆ హోటల్ రూంలో భరద్వాజ ఒంటరిగా మిగిలిపోయాడు.

"రెండ్రోజుల్లో పెళ్లి పెట్టుకుని డల్గా ఉన్నావెందుకో?" ఎవరెదురుపడినా కార్తీకని అదే అడుగుతున్నారు.

ఇంట్లో ఉన్న తల్లీ తండ్రీ, అన్నా వదినా, పక్కింటి పంకజాక్షి, ఎదురింటి మీనాక్షి, క్లాస్మేట్ కనకం.. ఇలా ప్రతి ఒక్కరూ.... పదేపదే వాళ్లలా అడిగేసరికి కార్తీకకు కోపం ముంచుకొస్తోంది. నిజంగా తనలో అంత మార్పొచ్చిందా? ఎందుకలా ప్రతి ఒక్కరూ గుచ్చి గుచ్చి అలా అడుగుతున్నారు? అనుకుంది కార్తీక. అద్దంలో చూసుకుంది. కళ్లకింద నల్లటి చారికలు. ఎందుకలా? రాత్రంతా నిద్రపోయిందే. అయినా...

"కార్తీకా.. భరద్వాజ మాట్లాడుతున్నాడా?" తల్లి అడిగింది.

అంతవరకూ కనురెప్పల మాటున అదిమిపెంచిన కన్నీరు ఉబికొచ్చింది. అమ్మని కావలించుకుని వెక్కి

వెక్కి ఏడ్చింది.

''పిల్లకేమైంది.. కొంపతీసి పిల్లాడు నచ్చలేదా?'' తల్లడిల్లింది తల్లి మనసు.

''ఏమైందమ్మా?'' గువ్వపిట్టలా తల్లిగుండెల్లోకి ఒదిగిపోయి.. విషయమంతా వివరించింది.

ఆ తర్వాత– ''నేను చేసింది తప్పా?'' అడిగింది కార్తీక.

''నువ్వేం తప్పు చేయలేదు తల్లీ. మనం గర్వంగా చెప్పుకునే భారతీయతే అది. పెళ్లి కాకుండానే హోటల్ రూంలో పడక పంచుకోవడాలు మన సంస్కృతీ సంప్రదాయం కానేకాదు''

''మరెందుకు మాట్లాడడం లేదు..''

''అతడూ మగాడేగా... నువ్వు కాదన్నావనీ అయ్యగారికి అహంకారం దెబ్బతినుంటుంది. అందుకే... అలిగాడేమో...''

''నిశ్చితార్థం నుంచీ ఒకటే సెల్ మెసేజ్‌లు, రోజుకి పాతికసార్లు ఫోన్లు చేసాడు. పెళ్లి రెండ్రోజులుండనగా ఇపుడు అస్సలు మాట్లాడ్డమే లేదు.. నాకు భయమేస్తోంది.''

''నీకెందుకు భయం? ఆ ముచ్చట తీరనీ.. నీ చుట్టే తిరుగుతాడు.. ఓ విధంగా ఆరోజు నువ్వు లొంగిపోకుండా ఉండడమే నువ్వు చేసిన మంచిపని. అదే పెద్ద ప్రమాదం నుంచీ తప్పించిందనొచ్చు...''

''ఎలాగా?''

''ఎంత తాళి కట్టిన మొగుళ్లయినా వాళ్లూ మగాళ్లే. మోజంటూ తీరాక లొంగిపోయిన ఆడదంటే చులకనేలే... అందులో పెళ్లికి ముందే అలా లొంగిపోయావనుకో... నీ వ్యక్తిత్వానికే అది మచ్చ అయ్యేది.. అది జీవితమంతా వెంటాడుతుండేది. అర్థమైందా?''

అర్థమైనట్లు తలూపింది కార్తీక.

''ఎన్నో రాత్రులు వస్తాయి.. కానీ.. ఇదియే తొలి రేయి...'' తీయతీయగా తేనెలా జాలువారుతోంది భానుమతి కంఠం.

''ఎక్కడ్నుంచో వినవస్తున్న ఆ పాట సందర్భానికి సరిపోయినట్లే ఉంది'' అనుకున్నాడు భరద్వాజ. తెల్ల చీర, పాలగ్లాసుతో గదిలోకి కార్తీక ఎపుడొస్తుదా? అని ఎదురుచూస్తూ ఒంటరిగా కూర్చున్నాడు భరద్వాజ. అగరొత్తుల పరిమళం మత్తెక్కిస్తోంది. రకరకాల పూలతో అలంకరించిన పట్టెమంచం జంటగా 'రా... రమ్మని...' ఆహ్వానిస్తున్నట్లుంది. పక్కనే టీపాయ్ మీద పళ్లు ఫలహారాలు సిద్ధంగా ఉన్నాయ్.

పాతికేళ్ల బ్రహ్మ చర్యానికి పర్మనెంట్‌గా సెండాఫ్ చెప్పే ఘడియ వచ్చేసింది.

అలంకరించిన పూలవనంలా గదిలోకి నడిచొచ్చింది కార్తీక.

లేచి నిలుచున్నాడు భరద్వాజ. ఆమెను లోనికి తోసేసిన మహిళల కిలకిలా నవ్వులు గదిలో ప్రతిధ్వనించాయి. చేతిలో పాలగ్లాసుతో తలుపు దగ్గరే నిలుచుందామె. సిగ్గు బరువుతో కాబోలు... కనెప్పలు వాలిపోతున్నాయ్.

అతనొస్తాడు. భుజంపై చేయేస్తాడు. నడుముని పట్టుకుని నడిపిస్తాడు.. అనుకుంటూ ఎదురుచూస్తోందామె. అజంతా గుహల్లోంచి పారిపోయొచ్చిన అందాల శిల్పంలా ఆమె అలా నిల్చుంటే రెప్ప వేయడమే మర్చిపోయి స్థాణువులా నిల్చున్నాడు భరద్వాజ.

క్షణాలు గడుస్తున్నాయ్.

చివరికి సిగ్గుబిడియాన్ని తోసిరాజంటూ కళ్లెత్తి చూసింది కార్తీక.

అంతవరకూ ఆమెనే చూస్తున్న భరద్వాజ చటుక్కున తలదించుకున్నాడు.

''ఇంకా కోపం పోనట్టుంది. ఓ అడుగు ముందుకేసి తానే సముదాయించాలి...'' అనుకుంది కార్తీక.

అంతవరకూ కాలివేళ్లతో ముగ్గులేస్తున్న ముద్ద బంతి చొరవ చేసింది.

''నాపై కోపమా?'' అడిగింది. ఆ గదిలో ఓ కోయిల మధుర స్వరం ఆలపించినట్లయింది.

''ఛఛ.. నీపై కోపమా... ఎందుకు?'' అన్నాడతను నెమ్మదిగా గొంతు సవరించుకుని.

''మరెందుకు నాతో మాట్లాడలేదు..''

''ఎందుకా?...'' అతనేదో చెప్పబోతుండగానే...

''ఈ గదిలోకొచ్చి ఇంత సేపైంది. రా.. రమ్మని పిలవనేలేదు..''

''ప్రత్యేకించి నిన్ను పిలవాలా.. నా గుండె చూడు. నువ్వే ఉన్నావ్...''

''చాల్లేండి వేళాకోళం...'' చిర్నవ్వు నవ్వింది.

''ప్రూవ్ చేయాలంటే... గుండె చీల్చేయాల్సిందే.. చీల్చమంటావా?''

''ఊహూ...'' ఆమె దగ్గరికి వచ్చి అతని ఎదపై వాలిపోయింది. ఆమెను ఇష్టంగా పొదివి పట్టుకున్నాడు భరద్వాజ.

''కోపం పోయినట్లేనా..?''

''లేనిది ఎక్కడ పోగొట్టుకోను...?''

''మరెందుకు మౌనం దాల్చారు...''

''సిగ్గేసి...''

''ఏం...?''

''నిన్నా హోటల్‌కి పిలిచి పొరపాటు చేసాను కార్తీకా... నిజంగా చేసిందానికి సిగ్గుపడ్తున్నా..''

''అందులో తప్పేముంది?''

''ముమ్మాటికీ తప్పే. అవసరార్థం హోటళ్లేగానీ.... ఆప్యాయతకి కావుగా...''

''అంటే...''

''అంటే.. అలాటి చోటికి నిన్ను రమ్మనకుండా ఉండాల్సింది. ఎందుకంటే.. నీలాటి దేవతలు గుండెల్లోనే కొలువుండాలి. అక్కడ కాదు. చూడు... ఈ గది ఎంత ప్రశాంతంగా ఉందో? ఈ పట్టెమంచం, ఈ పూల పరిమళాలు.. ఆ పళ్లెంలో పళ్ళూ, ఫలహారాలు... ఫస్ట్ నైట్ సెలబ్రేషనంటే... ఇదిగో, ఇక్కడే జరగాలి...''

''ఔను... ఈ పట్టెమంచానికెంత హిస్టరీ ఉందో మీకు తెలీదు. తరతరాలనుచీ కొత్త జంటలకు ఇదే వేదిక... ఇదే వేడుక...''

''ఔనా...''

''!ఔను.. మా అమ్మమ్మ చెప్పింది..'

చటుక్కున ఆమె పెదాలను ముద్దాడాడు భరద్వాజ. ఆ హఠత్ పరిణామానికి ఆమె సిగ్గుల మొగ్గే అవుతుంటే..

భరద్వాజ అన్నాడిలా... ''ఆరోజు నువ్వొప్పుకుంటే.. ఇంత మంచి గొప్ప అనుభూతి విస్సయ్యేవాడిని. నిజంగా నీకు థాంక్స్...''

''థాంక్స్ ఇలా చెప్తారా?''

''మరెలా?''

''ఇలా...'' అంటూ వాటేసుకుంది కార్తీక. ఉక్కిరిబిక్కిరయ్యాడు భరద్వాజ.

''ఇపుడు నన్నేం చేసుకున్నా మీ ఇష్టం. శిఖరాలే ఎక్కుతారో.. లోయల్లోకి జారిపోతారో.. మత్తెక్కి మధ్యలో మధ్యప్రదేశ్‌లోనే ఉండిపోతారో... అంతా మీ ఇష్టం...'' అంటూ గట్టిగా కౌగిలించుకుంటోందతడ్ని ఆమె.

''ఏయ్... తాళి కట్టింది నేనా... నువ్వా..''

''అయితే.. ఏం గొప్ప... కిందపడ్డా మీదపడ్డా ఈ గదిలో మీరూ నేనేగా.. గెలిచినా ఓడినా... మీరూ నేనేగా.. ఎవరెవరు చొరవ తీసుకున్నారో లోకానికేం తెలియనక్కర్లేదులే..'' అంటూ మంచం మీదకు తోసింది కార్తీక. ఆపై అతనిపై పడింది.

ఆ రివర్స్ కహానీకి కిటికీలోంచి చూస్తున్న పున్నమి చంద్రుడు ఆ గదినిండా తేనెవెన్నెలల్ని కురిపించాడు.

*

రచయిత సెల్ నెం: 90005 44160



## దక్షిణాది కరీనా...

వెండితెర మీద వేశ్య పాత్రలో నటించడానికి బాలీవుడ్‌లో తారలు పెద్దగా అభ్యంతరం చెప్పరు, అదే దక్షిణాది సినిమాలకు వచ్చే సరికి ఇక్కడి హీరోయిన్లు అలాంటి పాత్రలను పెద్దగా ఇష్టపడరు. అయితే ఈ విషయంలో అనుష్క, బాలీవుడ్ తార కరీనాను ఆదర్శంగా తీసుకున్నట్లుంది. హిందీ సినిమా 'చమేలీ' ద్వారా కరీనాకు ఎంత పేరు వచ్చిందో అందరికీ తెలిసిన విషయమే! ఆ చిత్రంలో కరీనా వేశ్య పాత్రలో నటించింది అనడం కన్నా జీవించింది అంటే బాగుంటుంది. దాదాపు అలాంటి పాత్రనే తెలుగులో అనుష్క చేస్తోంది. 'అరుంధతి' చేయక ముందు అనుష్క పలు సెక్సీ పాత్రల్లో కనిపించినా 'అరుంధతి' తరువాత ఇంత వరకూ అలాంటి పాత్రల జోలికి పోలేదు. ఇప్పుడు కొత్తగా చేస్తున్న సినిమాలో మాత్రం వేశ్య పాత్రలో కనిపించనుంది. తనకు వచ్చిన ఇమేజ్‌ను పక్కనపెట్టి, అనుష్క ఈ పాత్ర అంగీకరించడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దక్షిణాది కరీనాగా అనుష్కను పలువురు అభివర్ణిస్తున్నారు.